


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 20 ఆగస్టు 2025 12 పేజీలు


# హలో... మీపై కంప్లైంట్ వచ్చింది...!






**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సైబర్ మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ విస్తృతంగా ప్రచారం చేస్తుంటే మరోవైపు ఊహించని రీతిలో మోసాలకు పాల్పడటానికి సైబర్ నేరస్తులు ఏ రంగాన్ని వదలడం లేదు. ఉద్యోగస్థులు, వ్యాపారులు, విద్యార్థులు, గృహిణులు ఇలా ఎవరిని పడితే వారిని మోసగించడానికి ప్రయత్నిస్తున్నారు. వారి వలకు చిక్కన అమాయకులు మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించే లోపే నష్టం జరుగుతుంది.

- జిల్లా వైద్యాధికారి కార్యాలయం నుండి మాట్లాడుతున్నాం
- మాట్లాడి సెట్ చేసుకోండి లేదంటే దాడులు చేస్తాం
- ఆర్ఎంపిలకు సైబర్ మోసగాళ్ళ వల
- ఆందోళనలో ఆర్ఎంపిలు

2లో

## ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా చేరిన వరద నీరు..

### - 40 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి భారీగా వరద నీరు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వచ్చి చేరుతుంది. దీంతో వరద ఉధృతిని గమనిస్తూ అధికారులు ప్రాజెక్టులోని 62 గేట్లలో మంగళవారం సాయంత్రం వరకు 40 గేట్లను ఎత్తి 388971 క్యూసెక్ ల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులో నీటి నిల్వ 16.16 టీఎంసీలు, నీటిమట్టం 146. 51. ఇన్ ఫ్లో 374943 ల క్యూసెక్కు, అవుట్ ఫ్లో 388971 క్యూసెక్‌లు ఉంది. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. భారీ వరదలు నేపథ్యంలో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువుల గొర్ల కాపరులు చేపలు పట్టేవారు పరిసర ప్రాంతాల్లోకి వెళ్ళకూడదని సూచించారు. ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా (మిగతా 2లో)



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

- ప్రభుత్వం సరఫరా చేసే మందులపై అవగాహన కల్పించాలి
- ఆరోగ్య మహిళ మరో దఫా స్క్రీనింగ్ ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం వైద్యారోగ్య శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత నవంబర్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన ప్రసవాలపై సమీక్షించారు. గంగాధర పిహెచ్సిలో 28 ప్రసవాలు జరగడం పట్ల అభినందించారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు మొదటి స్క్రీనింగ్ 100 శాతం పూర్తి చేస్తూనే రెండవ స్క్రీనింగ్ (మిగతా 2లో)

## జలదృశ్యం....ఎగువ మానేరు డ్యామ్ పరవళ్ళు...



**సూర్య గంభీరావుపేట**

భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి దుంకుతోంది. కామారెడ్డి జిల్లా పాల్వంచ వాగు, మెదక్ జిల్లా కూడవెల్లి వాగు నుండి ఎగువ మానేరు ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వస్తోంది. ఫలితంగా ఎగువ మానేరు జలాశయం పొంగిపొర్లుతోంది. మొత్తం 31 అడుగుల నీటి సామర్థ్యం(2 టీఎంసీలు) ఉన్న ఎగువ మానేరు జలాశయం పూర్తిగా నిండి మత్తడి మీదుగా మంగళవారం పరవళ్ళు తొక్కుతోంది. మానేరు పరవళ్లతో లో లోవెల్ బ్రిడ్జిల మీదుగా వరద నీరు వెళ్లే అవకాశం ఉండడంతో రెవెన్యూ పోలీసు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. వాగుల దగ్గర రెండు వైపులా భారీ కేడ్లను ఏర్పాటు చేశారు.

# హాలో....మీపై కంప్లైంట్ వచ్చింది.....!

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తాజాగా జిల్లాలో ఆర్ ఎం పి లను సైబర్ మోసగాళ్ళు టార్గెట్ చేసుకున్నారు. ఆర్ ఎం పి లకు సైబర్ మోసగాళ్ళు ఫోన్ చేసి మేము జిల్లా వైద్యాదికారి కార్యాలయం నుండి మాట్లాడుతున్నాం. మీపై నిషేధిత డ్రగ్స్ వాడుతున్నారని, అబార్షన్ కోసం ఉపయోగించే మాత్రలు అమ్ముతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారని ఫిర్యాదు వచ్చిందని బెదిరిస్తున్నారని పలువురు ఆర్ఎంపిలు తెలిపారు. ఫోన్ లో మాట్లాడుకుని సెట్ చేసుకోండి. లేదంటే క్లినిక్ లపై దాడులు చేసి సీజ్ చేయడమె కాకుండా కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నట్టు పలువురు ఆర్ఎంపిలు తెలిపారు. సెల్ నంబర్ 8790257361 నుండి కాల్ చేసి ఇప్పటికి జిల్లాలోని పలువురు ఆర్ఎంపిలను బెదిరింపులకు పాల్పడ్డట్టు వాపోయారు. ఈ సెల్ నంబర్ కు తిరిగి ఫోన్ చేస్తే స్విచ్ అఫ్ వస్తుందని, దీంతో ఇది సైబర్ మోసగాళ్ళ పనే అని గుర్తించామన్నారు. అయితే ఎవరైనా అమాయకులు వారి ఉచ్చుకు చిక్కితే మోసపోవడం ఖాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు జిల్లాలో పర్యటించి ఐదుగురు ఆర్ఎంపి లు నిబంధనలకు విరుద్ధంగా చికిత్స చేస్తున్నారని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. ఈ విషయం జిల్లాలో సంచలనంగా మారగా ప్రతినెలా జిల్లాలో పర్యటిస్తామని టిఎంసి సభ్యులు చెప్పి వెళ్లడంతో ప్రస్తుతం కొందరు ఆర్ఎంపిలు మినహాయిస్తే దాదాపు అందరు నిబంధనలకు లోబడి చికిత్స చేస్తున్నారు. ఈ క్రమంలో సైబర్ మోసగాళ్ళు ఫోన్లు చేసి వేధింపులకు పాల్పడటం తో ఆర్ఎంపి లు ఆందోళనకు గురవుతున్నారు.



### డిఎం అండ్ హెచ్వో కార్యాలయం నుండి కాల్ చేయడం జరగదు

**- జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్**

డిఎం అండ్ హెచ్వో కార్యాలయం నుండి ఎవరికి కాల్ చేయం. ఒకవేళ ఎవరిపైనైనా ఫిర్యాదు వస్తే ఎవరికి చెప్పకుండా వెళ్లి తనిఖీ చేస్తాం. విచారణలో నిర్ధారణ అయితే సబంధిత ఆర్ఎంపిలపై చర్యలు తీసుకుంటాం. మా కార్యాలయం నుండి ఫోన్ చేస్తున్నామని ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే నేరుగా నాకు ఫిర్యాదు చేయండి. ఇది సైబర్ మోసగాళ్ళ పని అయి ఉంటుంది. వారి పట్ల అప్రమత్తంగా ఉండండి. ఆ సెల్ నెంబర్ పై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయండి.

## ఘనంగా 186 వ,ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా మరియు పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్,కరీంనగర్ లో సూడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, సిరి రవి రాష్ట్ర అసోసియేషన్ ప్రధానకార్యదర్శి, రాజేష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి, లు ముఖ్య అతిధులుగా పాల్గొని కేకు కటింగ్ చేసి, వృద్దులకు,మహిళలకు పండ్లు,స్వీట్లు,పంపిణీచేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో స్తానిక కార్పొరేటర్ , వంగల పవన్ కుమార్, జిల్లా గౌరవ సలహాదారులు, సాన అశోక్, సొల్లు అజయ్ వర్మ, జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, జిల్లా కోశాధికారి బి మధు, సీనియర్ ఫోటోగ్రాఫర్ లు శంకరాచారి,గంధం ఆంజనేయులు, మనీషా వేణు, ఫోకస్ శ్రీనివాస్, రావి సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రమేష్, చిక్కి,సురేష్, నిషానీ శంకర్, గొంటి, లక్ష్మణ్, పురం విక్రమ్, కటకం స్రవంతి, గాలిపెల్లి, స్రవంతి, లక్ష్మీ,మాటూరి రంజిత్,గంధం సుమన్, పట్టెం, రాజ్, చిక్కి సతీష్, విజన్ లక్ష్మణ్, తంబి రవి, అనిల్, శ్రీనాథ్, ఖాజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం లయన్స్ క్లబ్ కరీంనగర్ వారి సహకారంతో జిల్లాలోనీ సీనియర్ ఫోటోగ్రాఫర్లు, మీడియా ప్రతినిధులకు, మహిళా ఫోటోగ్రాఫర్లకు,ఫోటోగ్రఫీ అవార్డు గ్రహీతలకు జిల్లా అసోసియేషన్, పట్టణ అసోసియేషన్ ప్రతినిధులకు, ఘనంగా సన్మానం చేయడం జరిగినది.

## కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**సూర్య కరీంనగర్**

186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజున పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ లను ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్స్ కల్చరర్ అకాడమీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించచడం అంత సులభం కాదన్నారు. ఫొటోలు ఓ తీయని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మన గతాన్ని, అందుకు సంబంధించిన జ్ఞాపకాలను గుర్తు కు తీసుకువచ్చే ఏకైక ఆధారం ఫోటో చిత్రలేనన్నారు. కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫోటోలు ఉంటే , . ఆ ఫోటోలు చిరస్థాయిలో నిలిచిపోతాయని ,అవే మన ఙ్ఞపకాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బండి సంపత్ కుమార్ , శానగోండ వాసు, బండ రమణారెడ్డి , మాజీ కార్పొరేటర్ అనుప్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పచ్చదనం పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- జర్నలిస్టు కాలనీలో హరితహారం - కమిషనర్ సమ్మయ్య**

**సూర్య, హుజురాబాద్**



మొక్కలను పెంచడం, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తద్వారా పచ్చదనం పెరుగుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కేసి క్యాంపులో గల జర్నలిస్టు కాలనీలో హరితహారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టు కాలనీలో 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం మంచిదని అన్నారు. మొక్కలను నాటడం వల్ల పర్యావరణం సమతుల్యత బాగుంటుందని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడానికి మున్సిపల్ చేస్తున్న అన్ని రకాల కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని అన్నారు. పచ్చదనం పెరగడంలో మా వంతు పాత్ర నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ సెక్రటరి కామని రవీందర్, సానిటరి ఇన్స్పెక్టర్ కిరణ్, ప్రెస్ క్లబ్ సభ్యులు, పలువురు విలేకరులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వరంగల్ సభను విజయవంతం చేయండి

**సూర్య, హుజురాబాద్**

ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 24న వరంగల్ లోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని మంగళవారం హుజురాబాద్ లో ప్రజాసంఘాల నాయకులు అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను కాపాడాలని, ఆపరేషన్ కగార్ తో ఎంతో మంది పోలీసుల దాడుల్లో మృతి చెందుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని అన్నారు. 1/70 చట్టాన్ని అమలు చేయాలని, అటవి హక్కుల పరిరక్షణ చట్టం, పెసా చట్టాలను అమలు చేయాలని అన్నారు. ఈ దేశ సంపద అందరిదని, కేవలం కార్పొరేట్లదే కాదని అన్నారు. వరంగల్ సభకు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, న్యాయవాది ముక్కెర రాజు, సొల్లు బాబు, మార్త రవీందర్, ఠాగూర్ శివ, దయా సింగ్, వేల్పుల ప్రభాకర్, న్యాయవాదులు తాళ్లపల్లి కుమారస్వామి, బండి రమేష్, భారత్ బచావో నాయకులు సత్తిరెడ్డి, భీమోజు సదానందం, మహేందర్ రెడ్డి, అరల్లి మల్ల గౌడ్, అంజన్న, గొల్లూరి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా చేరిన వరద నీరు..

(మొదటి పేజి తరువాయి)

నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకునీరు విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో ప్రాజెక్టు పై నుడి అంతర్గం నుండి మంచిర్యాల కు రాకపోకలను నిలిపివేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రారంభించాలని ఆదేశించారు. చాలా మంది మహిళలు రెండవ సారి ఆరోగ్య మహిళ పరీక్షలకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు.చాలామంది ప్రజలకు అవగాహన లేక ప్రైవేటుగా మందులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్బన్ ప్రాథమిక కేంద్రం ఏరియాల్లో కాలనీల వారీగా ఆశా, ఏ.ఎన్.ఎం సహకారంతో ఇంటింటి సర్వే చేపట్టాలని అన్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు మందులు వాడే వారి వివరాలు సేకరించి ప్రభుత్వ మందులు ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే ఉచిత మందులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్.ఎం.పి సర్వే సరిగ్గా చేసి గర్భిణీలకు 4 వైద్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో జరిగేలా చూడాలని తెలిపారు. ఆరోగ్య మహిళ, ఆయుష్మాన్ భారత్ పరీక్షలు చేయడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం పెరుగుతుందని, తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెంచవచ్చని సూచించారు.బరువు తక్కువ పిల్లలను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. టీబీ పరీక్షలు పెంచాలని టీబి నిర్మూలన అధికారి ని ఆదేశించారు. టీబీ వ్యాధి అనుమానితుల నుండి నమూనాలు సేకరించి పరీక్ష కు పంపాలని పిహెచ్ సి వైద్యులను ఆదేశించారు. వైద్య సేవల్లో ముందు వరుసలో నిలిచిన మొహతాజ్ ఖానా పిహెచ్సి వైద్యులను, సిబ్బందిని అభినందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, పిహెచ్ సి వైద్యులు పాల్గొన్నారు.

## యూరియా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలో యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతె వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో నిరంతరం పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు. యూరియా అక్రమ రవాణాకు పాల్పడుతూ పట్టుపడితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామని,ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది ఎస్పీ హెచ్చరించారు.

## చివరి శ్రావణ మంగళవారం ప్రత్యేక మహాభిషేకం

**సూర్య, వీణవంక**

శ్రీ భక్తాంజనేయ ఆలయం నందు చివరి శ్రావణ మంగళవారం రోజున స్వామివారికి ప్రత్యేక మహాభిషేకం గర్భగుడిలో మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు

**-రైతులు ఆందోళన చెందవద్దు -యాజమాన్య పద్ధతులు పాటించి.. ఎరువులు వినియోగించాలి**
**-జిల్లాలో ఎరువుల కొరత లేదు -వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి.. రైతులకు సేవలందించాలి**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. జిల్లాలో పంటల సాగు, ఎరువులు, యాజమాన్య పద్ధతులు తదితరు అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో సాగు విస్తీర్ణం, ఎరువుల నిలువలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా



విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు.రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు యాజమాన్య పద్ధతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువులు వినియోగించేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఏడీఏలు ఏవోలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యూరియా కొరతకు బిజెపి అసమర్ధ నాయకత్వమే కారణం

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్**

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అసమర్ధత వలననే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని,రైతుల పక్షాన నిలబడి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రైతులను భయభ్రాంతులను చేసే కుట్రలో బిఆర్ఎస్ నాయకులు తెర లేపుతున్నారని, రైతులు ఇబ్బందు లు పడుతుంటే ఇక్కడ బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు స్పందించకపో వడం శోచనీయమని,గత ఖరీఫ్ సీజన్లో సిరిసిల్ల జిల్లాకు 11800 మెట్రిక్ టన్నుల యూరియా వస్తే ఇప్పుడు 13200 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, గతంతో పోలిస్తే యూరియా ఎక్కువ వచ్చిందనే విషయాన్ని రైతులు గమనించాలని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ చొరవతో యూరియా ఎక్కువగా వచ్చిందని,బిజెపి, బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే చలో ఢిల్లీ చేపడుదాం. భవిష్యత్తులో యూరియా పంపిణీ విధానం టోకెన్ ద్వారా ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,జిల్లా నాయకులు లింగాల భూపతి, మోర లక్ష్మీరాజం,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిరుపతిరెడ్డి,ఆరెపల్లి బాలు, పొన్నాల పరుశురాం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, గుగ్గిల భరత్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం.

**సూర్య చందుర్తి.**



చందుర్తి మండల చాయ చిత్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రపంచంలో మొదటి సరిగా ఫొటో గ్రాఫి ఛాయా చిత్రంను రూపొందించిన లూయిస్ దాగ్రేన్ స్మరించుకొ న్నారు .ఫొటోగ్రాఫి గురించి ఫొటోగ్రాఫర్స్ వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాపెల్లి గంగాధర్, కోశాధికారి బత్తుల ఉదయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సురేష్, కుమార్, ఫోటో వీడియో గ్రాఫర్లు లింగయ్య,రాంప్రసాద్, శ్రీకాంత్, రమేష్, సుభాష్, సుధీర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.

**సూర్య .ఇల్లంతకుంట.**



వేయి మాటలతో చెప్పే అర్థాన్ని ఒక్క ఫోటో ద్వారా చెప్పవచ్చని గూడ బాబు అన్నారు.మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బస్టాండ్ ఆవరణలో ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఫోటోగ్రఫి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గూడ బాబు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన గొప్ప వ్యక్తి డాగురే అని అన్నారు. ఆయన చేసిన కృషితోనే తమ కుటుంబాలు ఈ స్థాయికి వచ్చాయని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఫోటో వృత్తిలో ఉన్న యజమానులను ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రాల మోహన్,మఠం తిరుపతి,పిట్టల యాదగిరి, ఎంగ్ర రాజు, మ్యాక శ్రీధర్, సార్గు వంశీ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా డీజే బాక్సులు పెడితే చట్టరీత్యా చర్యలు

**- ఎస్సై రమాకాంత్**

**సూర్య గంభీరావుపేట**



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో నిబంధనలకు విరుద్ధంగా డీజే బాక్సులు పెట్టినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో డీజే యాజమా నులను, గత సంవత్సరం న్యూసెన్స్ చేసిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ మారుతి రెడ్డి ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బైండోవర్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## బీఆర్ఎస్ నేత చల్మెడకు విత్తన గణపతి అందజేత

**సూర్య, వేములవాడ**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ఇంచార్జి చల్మెద లక్ష్మీ నరసింహారావు విత్తన గణపతి అందజేశారు.వినాయక చవితి సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేనలో భాగంగా విత్తన గణపతినీ వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, హరిత సేన వేములవాడ సభ్యులు కమల్ గౌడ్, కిరణ్, సందీప్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**- బిఆర్ఎస్వి రాష్ట్ర నేత కంచర్ల రవి గౌడ్ డిమాండ్**

**సూర్య గంభీరావుపేట**



రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .ఆనాడు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న నేటి సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఇప్పుడు విద్యార్థులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కరోనా సమయంలో కూడా విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేశారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు.అలాగే గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనల్లో విద్యార్థులు ఆసుపత్రులు పాలవ్వడం, కొంతమంది విద్యార్థులు మృతి చెందడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నా ఒకరోజు కూడా విద్యా శాఖపై సమీక్షా సమావేశం నిర్వహిం చలేదని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్లడమే తప్ప, రాష్ట్ర విద్యా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యారని కంచర్ల రవి గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాప గారి వివంత గౌడ్ హర్షవర్ధన్ గౌడ్ అక్షయ్ నారాయణ గౌడ్ సతీష్ ధనుష్ శ్రీకాంత్ విష్ణు భాస్కర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు "మాజీ ఎమ్మెల్యే" పరమార్శ.

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని తాళ్లపెల్లి, తాళ్లల్లపల్లె, వెంకట్రావుపల్లె, రేపాక, రహీంఖాన్ పేట గ్రామాలకు చెందిన వారు ఇటీవల మృతి చెందారు. ఆబాధిత కుటుంబాలను మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం మండల కేంద్రమైన ఇల్లంతకుంట లోని చాయ్ హెూటల్ లో యువకులతో కలిసి ఆప్యాయంగా పలకరిస్తూ, సరదాగా చాయ్ తాగారు. ఈ కార్యక్రమములో రాజన్న సిరిసిల్ల జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మలుగారి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సిమ్మారెడ్డి,ఉప సరపంచుల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు సాధుల్,ఆ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వాలి

**- మాజీ మండల అధ్యక్షుడు**

**సూర్య బోయినపల్లి**



మండలములో గ్రామాలలో నిధులు లేక తెలంగాణ రాష్ట్రంలో అధికారం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా కూడా ఇప్పటి వరకు కూడా గ్రామపంచాయతీలకు రూపాయి నిధులు ఇవ్వలేదు, రాష్ట్ర ప్రభుత్వము నిధులు ఇవ్వక గ్రామపంచాయతీలు నిర్వీ ర్యమై గ్రామాలలో విపరీతమైన గడ్డితో పారిశుధ్యం, లోపించి,దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్యం పాలవుతున్న పట్టిం చుకోకుండా రూపాయి నిధులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, అభివృద్ధి జరగకుండా ఈ ప్రభు త్వం అడ్డుకుంటుందని, త్వరగా గ్రామపంచా యతీలకు నిధులు ఇవ్వాలని బిజెపి మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆరోపించారు,

# యూరియా కొరతకు కేంద్రం నైతిక బాధ్యత వహించాలి

## - నాలుగు వంతెనల నిర్మాణం,నాకు సంతృప్తినిచ్చింది - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**



రామగుండం ఎరువుల కర్మాగారంలో 8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావలసి ఉండగా కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి కావడంతో యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్రం నైతిక బాధ్యత వహించాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాయికల్ మండలంలోని బోర్నపల్లి బ్రిడ్జి వద్ద గోదావరి నీటి ఉధృతి పెరగడంతో గోదావరి తీర ప్రాంతాలను మంగళవారం పరిశీలించి ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారని,రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం నుండి ఉత్పత్తి అయ్యే యూరియా 90% తెలంగాణ రైతాంగానికి కేటాయించకపోవడం కేంద్ర మంత్రులు,బిజెపి ఎంపీల బాధ్యత రాహిత్యమని మండిపడ్డారు.ఉమ్మడి అదిలాబాద్,కరీంనగర్ జిల్లాల మధ్య వాణిజ్య వ్యాపార,రవాణా సౌకర్యార్థం కడెం,రాయికల్ మండలాల మధ్యలో బోర్నపల్లి బ్రిడ్జి,కమ్మునూరు, కలమడుగు మధ్య బ్రిడ్జి నిర్మాణం,మల్లాపూర్ మండల్ బాదనకుర్తి బ్రిడ్జి,నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం గుమ్మిరియాల గోదావరి నదిపై ఈ నాలుగు వంతెనల నిర్మాణంలో నాకు భాగస్వామ్యం ఉండడం, నా జీవితంలో అత్యంత తృప్తినిచ్చిన అంశమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలోని బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా మంజూరు చేశారని, బోర్నపల్లి, కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు,ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు.18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు,ఉచిత విద్యుత్తు,సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య,కోడిపెల్లి ఆంజనేయులు,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,చింతల పెల్లి గంగారెడ్డి, బత్తిని నాగరాజు,నరసింహారెడ్డి,ఏలేటి రాజేందర్, రాజీవ్, జలపతి రెడ్డి,ఉప్పు లక్ష్మణ్,రాజారెడ్డి ,మసుద్,శివ, రాజేష్,రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువలలో ప్లాస్టిక్ బాటిల్స్ వేయొద్దు

### మున్సిపల్ కమిషనర్ మోహన్.

**సూర్య మెట్‌పల్లి**



పట్టణ ప్రజలు మురుగు కాలువలలో చెత్త, వాటర్ బాటిల్స్, గాజు సీసాలు వేయవద్దని వాటిని వేరుగా చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సూచించారు. మంగళవారం పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించి మురుగు కాలువలు, పారిశుధ్య పనులు పరిశీలించారు. మ్యాన్ హోల్స్ లలో పేరుకుపోయిన వాటర్ బాటిల్స్, చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. ఎవరైనా మురుగు కాలువలలో చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. చెత్త, వాటర్ బాటిల్స్ మురుగు కాలువలలో వేయడం ద్వారా నీరు నిలచి కాలనీలలో వరద వచ్చే అవకాశం ఉందని పట్టణ ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు. శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు నివసించవద్దని శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి ఖాళీ చేయించాలని వార్డ్ ఆఫీసర్లకు సూచించారు. అనంతరం మురుగు కాలువలో పేరుకుపోయిన వాటర్ బాటిల్స్ ను కాలువలో దిగి తొలగించిన పారిశుద్ధ్య కార్మికుడు మోహన్ ను కాలనీవాసులతో కలిసి సన్మానించారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మారు విష్ణు వర్ధన్ రెడ్డి, జవాన్ ముజీబ్ లు ఉన్నారు.

## ప్రైవేటు రంగంలో ఉద్యోగాలకు ఈ నెల 22న ఇంటర్వ్యూలు

**సూర్య జగిత్యాల అర్బన్**

ప్రైవేటు రంగంలో ఉద్యోగాలకు ఈ నెల 22 న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తెమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరుట్లలోని ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసులో ఆఫీస్ స్టాఫ్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్స్ ఖాళీల కోసం ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులు కనీసం డిగ్రీ ఉత్తీర్ణత, 28 నుండి 40 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నేల 22 న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని రెండవ అంతస్తు రూం నంబర్ 218 కి రావాలన్నారు

## గణేష్ మంటపాల నిర్వాహకులు ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవాలి

### - ఎస్సై గీత

**సూర్య సారంగాపూర్**

గణేష్ మంటపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సారంగాపూర్ ఎస్సై గీత అన్నారు. ఈనెల 27న వినయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల మంటపాల నిర్వాహకులు విధిగా ఆన్లైన్లో నమోదు చేసుకోవడం తోపాటు మంటపాల వద్ద ఇద్దరు వ్యక్తులు పూర్తిగా నిర్వహణ బాధ్యత తీసుకోవాలని అన్నారు.ప్రతి మంటపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మంటపాల నిర్వాహకులకు సూచించారు.

## మండల పరిషత్ పాఠశాలలో టీచింగ్, లర్నింగ్,వస్తువుల ప్రదర్శన

### -వివిధ రకాల బోధన సామాగ్రి నూతన ప్రదర్శన

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల పరిషత్ గర్ల్స్ పాఠశాలలో కొడిమ్యాల మండల స్థాయి టీఎల్ఎం మేళా మంగళవారం నిర్వహించారు ఈ మేళా ను ఎంపీడీవో స్వరూప ప్రారంభించారు ఇట్టి మేళాలో కొడిమ్యాల మండలంలోని 29 ప్రాథమిక పాఠశాలలు,ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సులభంగా బోధించడానికి వివిధ రకాలైనటువంటి బోధనాభ్యాసన సామాగ్రిని తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కొడిమ్యాల మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయేంద్ర పూడురు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస రాజు ,తిరుమల పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోత్స్న దేవి న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. మండలంలోని సీఆర్పీలు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహణ మండల విద్యాధికారి అయిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ప్రదర్శన అనంతరం గెలిచినటువంటి ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం అందజేయడం జరిగింది గెలిచిన ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో జరిగే టిఎల్ఎం లలో పాల్గొనాల్సి ఉంటుంది అన్నారు.

## ఘనంగా దుబ్బరాజన్న ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీదుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రావణ చివరి సోమవారం తర్వాత రోజున కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ అధికారులు తెలిపారు.ఆలయ అర్చకులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోనాపూర్ గ్రామానికి చెందిన యువకులు మొదటి సారి గానే ఉట్టి కోట్టి సంబరాలు జరుపుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సారంగాపూర్ ఎస్సై గీత ఆధ్వర్యంలో బీర్పూర్ ఎస్సై రాజు తోపాటు సారంగాపూర్ పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్లూరి అనూష ఫౌండర్ ట్రస్ట్ శంకరయ్య, రెనోవేషన్ కమిటీ సభ్యులు వాసం శ్రీనివాస్, కొండ రామచంద్రారెడ్డి ,శంకర్ భక్తులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో మోసం చేస్తున్న కేంద్రం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.

**సూర్య మెట్‌పల్లి**



కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సరైన సమయంలో అవసరమైన మోతాదులో యూరియా సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతులను మోసం చేస్తుందని. మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాలతో మంగళవారం పట్టణంలోని సుజిత్ రావు నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం వాన కాలం పంటలకు సరిపడ యూరియా సరఫరా చేయడం లేదని. ఈ సీజన్ లో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి అవసరం ఉండగా ఇప్పటివరకు 5.32 టన్నులు మాత్రమే సరఫరా చేసిందని కేంద్ర ప్రభుత్వ చర్య వలన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడేలా యూరియా అందించడం లేదని దీనివలన రైతులు ఇబ్బందులు ఎదుర్కోవలసివస్తుందని ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి అని అన్నారు. పంటకు సరిపడ యూరియా సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారని అయినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్య వలన రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సరిపడ యూరియా ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి,పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా, ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్, సమీర్ సర్కార్,కోట మహేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్

## అవార్డు అందుకున్న రాయికల్ వాసులు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డును అందుకున్నారు.రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కాయితిశంకర్, రక్తదాత అవార్డు గ్రహీత సామాజిక సేవకులు బూరుగుల రాజేందర్, అల్లిపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మసూద్ అలీ బేగ్ లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు ను మహారాష్ట్ర షోలాపూర్ లో టొలాసా మెక్సికో అమెరికా యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. పత్రికా రంగంలో శంకర్, రక్తదానంలో రాజేందర్,స్వచ్ఛంద సేవాలో మసూద్ అలీ బేగ్ విశిష్ట సేవలు అందించినందుకు గాను ఇట్టి అవార్డును అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇట్టి అవార్డును సంస్థ ప్రతినిధులు కట్ట బొమ్మణ్,మారికర్ చేతుల మీదుగా అందుకున్నారు కాగా వీరిని పలువురు నాయకులు, యువజన సంఘాల సభ్యులు అభినందించారు.

## ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సూర్య పెగడపల్లి**



దీర్ఘ కాలికంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘ జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరిలత అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వం ప్రాథమిక వైద్యశాల ఎదుట మంగళవారం ఆశ వర్కర్ల సమస్యలపై నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ ఆశా వర్కర్ల జులై నెల పారితోషికం వెంటనే చెల్లించడంతో పాటు తమకు నెలకు రూ.18 వేల ఫిక్సిడ్ వేతనం అందించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని, అర్హులైన ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎంగా అవకాశం కల్పించాలని డిమండ్ చేశారు. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, ఆశాలకు పని భారం తగ్గించి, రక్షణ కల్పించాలని లత స్పష్టం చేశారు. అనంతరం మండల వైద్యాధికారి నరేష్‌కు ఆశాలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు మచ్చ సుజాత, సభ్యులు పబ్బ వసంత, అరికట్ల చంద్రకళ, బతికపల్లి లత తదితరులున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

బుధవారం 20 ఆగస్టు 2025 5


# సకాలంలో సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాష్ట్ర కమిటీ ఎన్నికల నిర్వహణ లోపు సంఘం సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మంగళవారం సభ్యత్వ నమోదు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషోత్తం రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు సభ్యత్వం చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి జిల్లా సభ్యత్వ నమోదును పర్యవేక్షించాలని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజయ్య పటేల్ రామగుండం నియోజకవర్గం బాధ్యునిగా, అమెరిశెట్టి



రామస్వామి పటేల్ మంథని నియోజకవర్గం బాధ్యునిగా, మచ్చకుర్తి చంద్రమౌళి పటేల్ పెద్దపల్లి నియోజకవర్గం బాధ్యునిగా సభ్యత్వ నమోదు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి మంగళరావు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్ మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్ర కార్యవర్గం సమావేశంలోపు ప్రతి నియోజకవర్గం నుండి సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో ఆకుల కిరణ్ పటేల్, బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్, జడల సురేందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, కనకం అమర్ బాబు, దామరకొండ సంతోష్, ముప్పిడి సునీల్, గాదె సత్యనారాయణ, అర్నె సమ్మయ్య, పున్నం చంద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను, నూతనంగా ఇంచార్జీ బాధ్యతలు చేపట్టిన నాయకులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

## ఆయన నేత్రాలు ఇద్దరి అంధులకు చూపు

**-కుటుంబ సభ్యులను అభినందించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బైరి శ్రీనివాస్ మంగళవారం గుండెపోటుతో మరణించగా , సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేత్రదానంపై అవగాహన కల్పించగా మృతుడు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో ఎల్ వి పి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించినట్లు భీష్మచారి తెలిపారు.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య నీరజ, కుమారుడు బైరి శివరాం, కూతురు సౌమ్యలకు, సహకరించిన పద్మశాలి మండలం అధ్యక్షులు సబ్బని రాజమల్లు కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ,ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ,ముఖ్య సలహాదారులు రమేష్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీపీ కోపగోని సారయ్య గౌడ్ నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు.

## సహకార సంఘంలో రైతులకు అందుబాటులో యూరియా

**-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని లో 900 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పిఎసిఎస్ మంథని లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు తమ వెంట పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ జీరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకు రావాలని కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరిపడా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని, రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడిఏ, ఏఓ, ఏఈఓ ల సహకారంతో యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపడుతున్నారని,రైతులు తమ అవసరాల మేరకే యూరియా తీసుకొని వాడుకోవాలని కోరారు.

## రోడ్డు విస్తరణ పనుల వేగవంతం

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారు..**

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా రూ. 65 లక్షల నిధులతో చేపట్టిన గదుల నిర్మాణ పనులను సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావు పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా వద్ద ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామని అన్నారు. కొత్త గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పనులను వేగ వంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే విజ యరమణ రావు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, గాజుల రాజ మల్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సతీష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, , కిషోర్, గుర్రం రాజయ్య, మూల సత్యం తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు..

## నీటిని తొలగించిన మండల పరిషత్ అధికారి ఆరిఫ్ హుస్సేన్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామ పంచాయతీ పరిధిలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నీరు నిలువ చేరడంతో బీసీ కాలనీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి సమాచారం అందించగా మంగళవారం మండల్ పరిషత్ అధికారి ఆరిఫ్ హుస్సేన్ మల్యాలలో పర్యటించారు. సిసి రోడ్డుపై చేరిన నీటిని కిందికి వెళ్ళకుండా చుట్టుపక్కల వాళ్ళు అడ్డకట్ట వేయడంతో సమస్య ఏర్పడి పైవాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల పరిషత్ అధికారి ఆరిఫ్ హుస్సేన్ సంఘటన స్థలానికి వెళ్లి కాలనీవాసులతో మాట్లాడి పంచాయతీ సిబ్బందితో నీటి కట్టలను తొలగించడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో సీసీ రోడ్డు పక్కన నివాసం ఉన్న గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారితో పాటు కార్యదర్శి రమాదేవి, కారోబార్ లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

## బలవీర హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి

**- శ్రావణమాసంలో నిత్య పూజలు**

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధి బోయినపేట లోని శ్రీ బల వీరహనుమాన్ దేవాలయం శ్రావణ మాసంలో భక్తుల సంఘర్షణతో పండుగ వాతావరణం నెల కొంది. ఈ ప్రాంతంలో ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయానికి శ్రావణమాసంలోనే నాలుగు శనివారాలు, 4 మంగళవారాల్లో ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జాతరలా భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. బలవీర హనుమాన్ ప్రాముఖ్యత ఎంతో ప్రాచుర్యం పొందింది. మంథనికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బోయిన్ పేట లో స్వయంభూగా వెలసిన ఆంజనేయ స్వామి భక్తుల పాలిట కొంగు బంగారంగా భక్తులు ఎంత విశ్వాసంతో దర్శించుకుంటారు. అనంతరం శ్రీ కాళి కామాతను దర్శించుకుని భక్తులు పునీతులు అవుతారు. శ్రావణ శనివారం రోజున ఈ ఆలయంలో ఏక్షహం 24 గంటల పాటు భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మంథని ప్రాంతం నుండే కాకుండా,సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో శ్రీ బలవీర హనుమాన్ ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

**-సిఐ సుబ్బారెడ్డి**

**సూర్య - సుల్తానాబాద్**



అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు, పట్టణానికి చెందిన శ్రీ సాయి అపార్ట్మెంట్ అధినేత కందుకూరి పద్మ ప్రకాష్ రావు (పెద్దన్న ) దంపతుల పెద్ద కుమారుడు అమెరికాలో స్థిరపడిన సాయి నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో అన్నదానం చేశారు. జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజులకు వికలాంగుల మధ్యలో వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమ ంలో సిఐ సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ , ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండ య్య , బిరుదు కృష్ణ , సీనియర్ జర్నలిస్టులు సామల హరికృష్ణ , కొమురు వెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మ రాజ్ కుమార్, దేశెట్టి రమేష్, వికలాంగుల కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా

**సూర్య యైటింక్లైన్ కాలనీ.**



ఎనిమిదవ కాలనీ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జి శ్రీ ఎస్.ఓ టు జిఎం రాముడు చేతుల మీదుగా కేక్ కట్ చేయడం జరిగింది.తరువాత ఫోటోగ్రాఫర్లందరూ కలిసి రాముడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అమ్ము చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గూడెల్లి తిరుపతి, కోశాధికారి నిమ్మల కుమార్, సభ్యులు రాంపాప, శంకర్, శ్రీనివాస్, అనిల్, ఓదెలు కుమారస్వామి, మోహన్, వెంకట్, శ్రావణ్, గుండా అశోక్, అఖిల్, సాగర్, రామంచ సాగర్ కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్ట్‌ల పాత్ర కీలకం

- టీయు డబ్ల్యు జె,ఐజేయు కార్యవర్గానికి ఘన సన్మానం..
- విలేకరుల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటా
- విలేకరులను ఉపయోగించుకొని వదిలేయడం శోచనీయం
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



**సూర్య గంభీరావుపేట**

తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని,విలేకరుల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. మంగళ వారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో నూతనం గా ఎన్నికైన గంభీరావుపే ట మండల టియుడబ్ల్యు జే (ఐ జేయు)2 అధ్యక్షు డు అబ్దుల్ రహీమ్ ఉపాధ్యక్షుడు బొంగు మల్లేషం యాదవ్,ప్రధాన కార్యదర్శి సంతోష్ చారి కోశాధికారి నరేష్ చారి లతో పాటు బ్రహ్మచారి,అర్జున్ రెడ్డి,అంజయ్య పెరియార్ రామస్వామి ,శంకర్,రమేష్,గణేష్, నారాయణ ,షబ్బీర్,బాలరాజ్,భరత్ ,దేవదాస్ లతో కూడిన కార్యవర్గాన్ని పర్శ హన్మాండ్లు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న విలేకరులను ప్రభుత్వాలు, పాలకులు ఉపయోగించుకొని వదిలేస్తున్నారని ఇది మంచి పరిణామం కాదన్నారు.తెలంగాణ ఉద్యమ ఉధృతి లో తెలంగాణ రాష్ట్రం సాకారం లో జర్నలిస్టుల పాత్ర అగ్రగామని కొనియాడారు,యాజమాన్యం నుండి విలేకరుల వేతనాలు నామమాత్రమని యాడ్స్ టార్గెట్స్ మాత్రం ఎక్కువన్నారు.వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు , హెల్త్ కార్డులు, మంజూరు చేయాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు.ప్రభుత్వమే విలేకరులకు ఇన్సూరెన్సు చేయాలన్నారు.విలేకరుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా సీఎం రేవంత్ రెడ్డి వారికి అండగా ఉండాలని కోరారు.విలేకరుల మధ్య వ్యక్తిగత,సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్న సమస్యల పై హక్కుల కోసం ఒక్కటి కావాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు,కార్యవర్గాన్ని సన్మానించిన పర్శ హన్మాండ్లు కు అబ్దుల్ రహీం,బొంగు మల్లేశం యాదవులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు భట్టు ప్రవీణ్,అక్కపల్లి బాలయ్య,రాజ శేఖర్,కాశీరాం,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## యూరియా సరాఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం...

- రాష్ట్రంలో యూరియా కొరతకు బిజెపి కారణం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్

**సూర్య గంభీరావుపేట**

తెలంగాణ రాష్ట్రానికి యూరి యా సరఫరాలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో యూరియా కొరతకు బిజెపి ప్రభుత్వమే కారణమని గంభీరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో హమీద్ మాట్లాడారు. తెలంగాణ కు కేటాయించిన యూరియాను కేంద్ర ప్రభుత్వం సరాఫరా చేయకుండా, తెలంగాణ రైతుల పట్ల అనచివేత దోరని ప్రదర్శిస్తుందని హెచ్చరించారు. కేంద్ర మంత్రివర్గంలో ఉన్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి లు నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని హమీద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటలింగం, సోషల్ మీడియా ఇన్చార్జి శంకర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్ బంగ్లా రాజు గౌడ్ ప్రసాద్ రావు మల్లయ్య యాదవ్ అజ్మీర భాస్కర్ నాయక్ కూడలి ప్రవీణ్ టేకుమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి టిఎల్ఎం మేళా

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రం లోని రైతువేదిక లో భోధన, అభ్యసన, సామాగ్రి ల పైమండలం లోని 28 ప్రాథమిక పాఠశాలలు, 4 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యా యులు తయారుచేసిన వాటిపై సమావేశాన్ని ఎం ఇ ఓ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మండల మేజిస్ట్రేట్ తహసీల్దార్ ఏస్ ఏ పారూఖ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు అర్థమయ్యేలా ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయని, ఉపాధ్యా యులు అంకిత భావంతో నాణ్యమైన విద్యను భోధించి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేసిందన్నారు.ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.అనంతరం ఏర్పాటు చేసిన ఎక్సిబిట్స్ తిలకించారు.ఈ కార్యక్రమంలో గాలిపెల్లి, పెద్దలింగాపూర్, ఇల్లంతకుంట జడ్పి హెచ్ ఏస్ ప్రధానోపాధ్యా యులు మేకల పావని, బి. తిరుపతి, రమణారెడ్డిలతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బీడీ కార్మికులు టేకేదార్‌లతో సమావేశం

**సూర్య బోయినపల్లి..**

బీడీ కార్మికుల పిల్లలకు ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ ను బీడీ కార్మికులు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీ వో జయశీల అన్నారు. బోయిన పల్లి మండలం కొదురుపాక లోని రైతు వేదికలో బీడీ కార్మికులతో టేకేదార్ లతో ఎంపీడీవో జయశీల బీడీ కార్మికుల పిల్లల కోసం ప్రభుత్వం అందించే స్కాలర్షిప్లపై అవగాహన కల్పించారు. ఒకటి నుండి నాలుగు వరకు చదువుతున్న విద్యార్థులకు ?1000,ఐదు నుండి 8 చదువుతున్న విద్యార్థుల కు 1500, 9, 10 తరగతి తరగతుల వారికి 2000 ,ఇంటర్మీడి యట్ వారికి 3000, ఐటిఐ డిగ్రీ బిఎస్సి వారికి 6000, ప్రొఫెషనల్ కోర్సులు బి బిఈ ,ఎంబిబిఎస్ ,ఎంబీఏ కోర్సులు వారికి 25 వేల రూపాయల స్కాలర్షిప్లు రానున్నట్లు తెలిపారు ఒకటి నుండి పది తరగతి వారికి ఆగస్టు 31 వరకు,ఇంటర్మీడియట్ ఆ పైన చదివి వారు 31- 10- 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు దరఖాస్తు కావాల్సినవి గత సంవత్సరం పాస్ మెమో, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు , ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, బీడ్ కంపెనీ గుర్తింపు కార్డు లు స్కాలర్షిప్ల కోసం సమర్పించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండ ల పంచాయతీ అధికారి శ్రీధర్, మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, లేబర్ అధికారి నజీర్ అహ్మద్ ,కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కంప్యూటర్ సిబ్బంది ఉన్నారు.

## మొక్కలు నాటిన మాజీ సర్పంచ్

**సూర్య బోయినిపల్లి..**

మండలం తడగొండలో మాజీ సర్పంచ్ చిందం రమేష్ తన జన్మదినం సందర్భంగా మున్నూరు కాపు సంఘం భవనం ఆవరణలో 22 మొక్కలు నాటరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో మున్నూరు కాపు సంఘం భవనం ఆవరణలో 22 మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని భావితరాలకు భవిష్యత్తును అందించాలని ప్రయత్నం చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్‌కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు అధ్యక్షులు బుర్ర రాజు, ప్రధాన కార్యదర్శి , సింగరి రమేష్ చిచ్చుల భూమయ్య ,పొన్నం తిరుపతి ,గోగురి తిరుపతి,ఎర్ర రవి,చేపూరి మహిపాల్,సింగరి మధు,బొడ్డు రమేష్ ,వంచ వీరారెడ్డి అయిందల లక్ష్మరెడ్డి అక్కనేపల్లి కర్ణాకర్ ,చిందం శ్రీను,చిందం శేషు,శీలం ,తిరుపతి రెడ్డి, చేపూరి గణేష్,చేపూరి సుధాకర్, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గణేశ్ ఉత్సవాలపై ముందస్తు చర్యలు

**సూర్య చందుర్తి**



రాబోయే గణేశ్ నవరాత్రి ఉత్సవాల ముందస్తు చర్యలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశానుసారం చందుర్తి మండలం లోని డీజే యజమాన ులకు చందుర్తి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు, ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలను భక్తి భావంతో జరపాలని చందుర్తి పోలీసులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై జె. రమేష్ లు గణేశ్ పండుగ సందర్భంగా అధిక శబ్దం చేయరాదు, రాత్రి వేళల్లో డీజేలు వినిపించరాదు, ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. అనంతరం డీజే యజమానులను తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసి, మంచి ప్రవర్తనకు హామీ తీసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గణేశ్ ఉత్సవాలను శాంతి భద్రతలతో, సాంప్రదాయ పద్ధతిలో జరుపు కోవాలి. ఎవరు నియమాలను ఉల్లంఘించినా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతున్నాం అన్నారు. అలాగే ఎస్సై జె. రమేష్ మాట్లాడుతూ డీజే యజమానులు కౌన్సెలింగ్‌లో ఇచ్చిన హామీని తప్పక పాటించాలి. గణేశ్ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మండలానికి చెందిన డీజే యజమానులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరుగని ముద్ర ఫోటోగ్రఫీ - సామాజికవేత్త శ్రీనివాస్

**సూర్య రామడుగు**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త మూడపల్లి శ్రీనివాస్ కుమార్ ఫోటోగ్రాఫర్లందరికీ పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రామడుగులో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రత్యేక సాక్ష్యంగా చెరగని ముద్రగా గుర్తుండిపోయే ఫోటో ప్రత్యేక జ్ఞాపకంగా ప్రపంచలో అద్భుతాలను ప్రత్యేకంగా గుర్తుండి పోయే విధంగా మదిలో నిలిచిపోయే విధంగా తరతరాలకు గుర్తింపుని ఇచ్చే విధంగా ఫోటో చిత్ర గ్రహణము ఉపయోగపడుతుందని తెలిపారు. గత కాలాన్ని గడిచిన జ్ఞాపకాలను ప్రతిబింబించేదే ఫోటో అని కొనియాడారు...

## కేబుల్ వైర్లను సర్దుబాటు చేయాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను కేబుల్ ఆపరేటర్లు సర్దుబాటు చేయాలని హుజురాబాద్ ట్రాన్స్ కో డివిజనల్ ఇంజనీర్ సంది లక్ష్మా రెడ్డి, సహాయ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ లు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో డిష్ కేబుల్ వైర్లు గుత్తులుగా, అడ్డదిడ్డంగా కరెంటు స్తంభాలకు కట్టివేయబడటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. వీటి వల్ల ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు, కేబుల్ ఆపరేటర్లు వచ్చే రెండు నుంచి మూడు రోజుల్లో అన్ని కేబుళ్లను సక్రమంగా సర్దుబాటు చేయాలని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, దుర్గామాత ఉత్సవాలు ఉన్న సందర్భంగా విగ్రహాల తరలింపులో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వినాయక విగ్రహాల తయారి కేంద్రాలలో కూడా ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విగ్రహాల తయారీదారుకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ శ్రీనివాస్ గౌడ్, ఇతర విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామశివారు లోని నిజామాబాద్ రోడ్డుపై భారీ వృక్షం నేలకొరిగింది. మంగళవారం కురిసిన భారీ వర్షానికి ఈ ప్రమాదం జరిగింది. సమయానికి అటుగా వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రోడ్డుకు అడ్డంగా వృక్షం విరిగి పడటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తమ సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు కు అడ్డంగా ఉన్న భారీ వృక్షాన్ని జేసిబి సహాయం తో రోడ్డు పై నుండి ప్రక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఎలాంటి ప్రమాధాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

# అద్వితా విద్యార్థుల వావ్ ప్రదర్శనలో హరిత ఆలోచనలకు నాంది

సూర్య కరీంనగర్



అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్ పర్యావరణ క్లబ్ ఆధ్వర్యంలో వావ్ ప్రదర్శన (వండర్ అవుట్ ఆఫ్ వేస్ట్ ప్రదర్శన) విజయవంతంగా నిర్వహించబడింది. మధ్య మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులు వాడుకలో లేని, పునర్వినియోగ పదార్థాలతో చేసిన తమ సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు. గ్యాలరీ ప్రదర్శనలో ఉపయోగకరమైన వస్తువులు, నమూనాలు, కళాత్మక కృతులు ప్రదర్శింపబడి, వ్యర్థాలను ఉపయోగకరమైనవిగా, అర్థవంతమైనవిగా మార్చి చూపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా "మన గ్రీన్ పాచ్" అనే ప్రత్యేక ప్రాజెక్ట్‌ను కూడా ప్రారంభించారు. దీని ద్వారా పాఠశాలలోనే సూక్ష్మ కూరగాయలు, మొలకలు, ఆరోగ్యకరమైన మొక్కలను పెంచే ప్రయత్నం చేపట్టబడింది. విద్యార్థులకు స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను పరిచయం చేయడం దీని ఉద్దేశ్యం. ఈ సందర్భంగా డైరెక్టర్ అనుదీప్ సౌగాని విద్యార్థుల కృషిని అభినందిస్తూ, ఈ ప్రదర్శన యువ మేధావుల బాధ్యత, సృజనాత్మకతను ప్రతిబింబిస్తోందని, వారు రేపటి మంచి భవిష్యత్తుకు పరిష్కారాలు సృష్టించగలరని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మాధురి శ్వేత ప్రతి ప్రాజెక్ట్ పర్యావరణానికి చిన్న ప్రయత్నాలు కూడా పెద్ద మార్పులు తేగలవని గుర్తు చేస్తుందని, విద్యార్థులు భూమి కోసం చూపిన శ్రద్ధపై గర్వంగా ఉందని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ దివ్య ఈ ప్రదర్శన వ్యర్థాలను అద్భుతాలుగా మార్చిందని, సాధారణ విషయాలలో విలువను గుర్తించేందుకు అందరినీ ప్రేరేపించిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా, స్మరణీయంగా మార్చిన విజ్ఞానశాఖ, పర్యావరణ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఘనంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

సూర్య కరీంనగర్



కరీంనగర్ జిల్లా వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తి ఆనందంతో పాటు జ్ఞాపకాలను నెమరువేసుకునే అవకాశం ఇస్తుందని, సమాజంలో చైతన్యాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా రంగానికి సేవలందిస్తున్న ఫోటోగ్రాఫర్లు రంజిత్, ఎండి సుకుర్, ఏ. బాలకిషన్ రావు, గుంటపల్లి స్వామి, జనార్దన్, మోసీం, శ్రీధర్, జి. కిరణ్, యు. దామోదర్ లను సన్మానించారు. అదే విధంగా ఫోటోగ్రాఫర్లు నరేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జ్ఞాపకాలను పదిలం చేసేది ఫోటో

- మాజీ మేయర్ సునీల్ రావు

సూర్య కరీంనగర్



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ తిరుమల్ నగర్‌లోని రవివర్మ స్టూడియోలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటో కెమెరా పితామహుడు లూయిస్ డాగెర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి నాయకుడు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ మధురస్మృతులను పదిలం చేసే గొప్ప వృత్తి అని, చరిత్రను కాపాడే శక్తి ఫోటోలకే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాలిపెల్లి రవివర్మ, విరాట్, గిరీష్, కనపర్తి శ్రీనివాస్, కౌశిక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు మంజూరు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్..

సూర్య రామడుగు



రామడుగు మండలంలోని రంగ సాయి పల్లి గ్రామంలో దళిత కాలనీలో నీటి సమస్య ఉందని కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కి రంగసాయిపల్లి గ్రామ ఎస్సీ కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. దీంతో వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయించారు. కాగా మంగళవారం బోరు వేయించి మోటార్ను బిగించారు. నేటి సమస్య తీర్చినందుకుగ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తి చేశారు..అనంతరం ఆనందోత్సవంతో స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ మంజూరుకి సహకరించిన రామడుగు మండల బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కట్ట రవీందర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మునిగంటి శ్రీనివాసచారి రంగసాయిపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మండల శేఖర్ లింగంపల్లి శ్రీనివాస్ కార్యకర్తలు బసనవెని శేఖర్ నీలం రవి కోటగిరి ప్రశాంత్ చారి ఓరుగంటి మహేష్ చిలుముల శేఖర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు..

## బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలి

- మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్

సూర్య కరీంనగర్



బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ లాభం కోసం ప్రజలను మభ్యపెడుతోందని మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్ రెడ్డికి ఎప్పటి నుంచీ స్పష్టత లేదని, బీసీ కోటాలో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మోదీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి బీజేపీ నాయకులను బీసీల శత్రువులుగా చూపే కాంగ్రెస్ అబద్ధపు ప్రచారం నడుపుతోందని, కానీ బీసీలకు న్యాయం చేసింది బీజేపీయేనని అన్నారు. బీసీలకు నిజంగా మద్దతు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం చట్టసవరణ చేసి 42% రిజర్వేషన్ల బిల్లును గవర్నర్, రాష్ట్రపతికి పంపాలని డిమాండ్ చేశారు. మాటలతో కాక, కార్యాచరణలో చూపించాలని రేవంత్ రెడ్డిని ఆయన సవాల్ చేశారు

## మహిమల క్యాదర్ రెడ్డికి రాష్ట్ర స్థాయి అవార్డు

సూర్య కరీంనగర్



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ (I&PR)వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో మహిమల క్యాథర్ రెడ్డికి రైతు బరోసా కేటగిరీ లో రెండవ బహుమతి వరించింది, అలాగే రాజీవ్ యువ వికాసం కేటగిరీ లో కన్సోలేషన్ బహుమతి కూడా వరించింది. ఈ పోటీ లో 94 ఎంట్రీ ల లో 744 ఫోటోలలో మహిమల క్యాదర్ రెడ్డి అవార్డులు వచ్చాయి. ఈ అవార్డు ను మంగళవారం 19 నా హైదరాబాద్ గ్రీన్ పార్క్ హొటల్ లో రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర స్థాయి అవార్డు రావడం తో పలువురి ఫోటోగ్రాఫర్స్ అభినచించారు..రాష్ట్ర స్తాయి లో వరుసగా 15ఇయర్స్ నుండి18అవార్డ్ లను అందుకున్నారు.

## రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్

సూర్య కరీంనగర్



వానాకాలం పంటలకు కావలసిన యూరియాను సంఫరా చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ విమర్శించారు. కేంద్రం సరిపడా ఎరువులు పంపుతు న్నా, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దళారులు బ్లాక్ మార్కెట్ చేస్తూ నిలువుదోపిడీ చేస్తున్నారని అన్నారు. యూరియా విషయంలో కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపిస్తూ, రాజకీయాలు మానుకొని రైతులకు సరిపడా ఎరువులు అందించాలన్నారు.

## అక్రమ ఇసుక రవాణా - ట్రాక్టర్ స్వాధీనం

సూర్య తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం రేణికుంట వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను నల్లగొండ శివారులో ఎల్ఎండి కాలనీ పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ కుర్ర లక్ష్మణ్ (35), యజమాని చిట్యాల నరేష్ (28)పై కేసు నమోదు చేసి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## అందరికీ విద్య - అందరి బాధ్యత

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్

సూర్య కరీంనగర్




నూతన జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా 15 సంవత్సరాల పైబడిన దేశవ్యాప్తంగా ఉన్న నిరక్షరాష్యులందరికీ ప్రాథమిక అక్షరాస్యత,గణన సామర్థ్యాల బోధనతోపాటు 21వ శతాబ్దపు పౌరుడికి అవసరమైన నైపుణ్యాలను నేర్పించే లక్ష్యంగా ప్రారంభించన ఉల్లాస్ (అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) పథక అమలులో భాగంగా వాలంటీర్ టీచర్స్ కి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం రేవెల్లిలో రిసోర్స్ పర్సన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్య అనేది మానవహక్కని,ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే అందరికీ విద్య అందాలన్నారు. భారత ప్రభుత్వం ఈ ఆలోచనతోనే ఉల్లాస్,ఎవ్రీ వన్ కెన్ షైన్ అన్న థీమ్ తో నవభారత జాతీయ అక్షరాస్యత కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఉల్లాస్ ప్రధానంగా వయోజన అక్షరాస్యతపై దృష్టి పెడుతుందని,చదవలేని రాయలేని పెద్దలను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వారిని గౌరవంగా జీవించేలా చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు. విద్య ద్వారా ఆర్థిక,సామాజిక,సాంస్కృతిక రంగాల్లో వారిని చైతన్యవంతులుగా చేయడమే ఉల్లాస్ ధ్యేయం అన్నారు. 2022 నుండి 2027 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో సంవత్సరానికి కోటి చొప్పున ఐదు కోట్ల మందిని అక్షరాస్యులుగా చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు.

## హమ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల వితరణ

సూర్య కరీంనగర్ టౌన్



హామ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పడి ఈ రోజు తో 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక కాపువాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు నోటు పుస్తకలను అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి మా సంస్థ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు మరియు పర్యావరణ పరిరక్షణకు సంబంధించినటువంటి ఎన్నో కార్యక్రమాలను వివిధ ప్రభుత్వ స్కూళ్లలో నిర్వహిస్తూ అందరికీ అవగాహన కల్పిస్తూ మా సంస్థ ముందుకు వెళుతుంది. రాబోవు రోజుల్లో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధనపురి సాగర్, ఏ అనిల్ కుమార్, ముని గోపాల్, శ్రీదర్ పాల్గొన్నారు.

### పనులు వెంటనే ప్రారంభించి

## నిర్ణీత సమయంలో పూర్తిచేయండి

-నాణ్యత విషయంలో రాజీపడొద్దు

- ఇంజనీరింగ్ అధికారులతో కలిసి

### ఐడిఎస్ఎంటిని పరిశీలించిన సుడా చైర్మన్

సూర్య కరీంనగర్



ఐడిసిఎంటి పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయానికి పనులు పూర్తిచేయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఐడిసిఏంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చెత్త చెదారంతో మురికి కూపంగా మారిన ఐడిసిఏంటికి మౌలిక సదుపాయాలు కల్పించి ఆధునీకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో నిధులు కేటాయించడం జరిగిందని టవర్ సర్కిల్ ప్రాంతంలో పార్కింగ్ స్థలం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఐడిసిఎంటి భవనం ఉపయోగంలేకుండా పోయిందని అందుకే దాన్ని 79 లక్షలతో ఆధునీకరించి పార్కింగ్ తో పాటు షట్టర్స్ ను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నాణ్యత విషయంలోగాని నిర్ణీత సమయంలోగా పనులు పూర్తి చేయడంలోగానీ ఎక్కడా రాజీపడకుండా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఇంజరింగ్ అధికారులలో ఈఈ రొడ్డ యాదగిరి,డిప్యూటీ ఈఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్,అజ్మల్ తదితరులు ఉన్నారు.

# అప్పుడు ఆనకట్టలు కట్టలే .. ఇప్పుడు నీళ్లు అపుతలేరు

- కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరంపై కాంగ్రెస్సోళ్లు విషం చిమ్ముతుండ్లు
- ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతున్న మంథని ఎమ్మెల్యే
- సుందిళ్ల గేట్లు ఎందుకు ఎత్తిండ్లో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలే
- లక్షల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలు చేస్తాండ్లు
- సుందిళ్ల బరాజ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**సూర్య మంథని**

40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరిన దిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన దుద్దిళ్ల కుటుంబం చేయలేదని, ఈనాడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడట ం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారీ వర్షాలు పడి ఎగువనుంచి బారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్లు వృధాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగపడ కుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసుకుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్దంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదను కున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్ష్యపూరి తంగా వ్యవహరిస్తుంటే మంథని ఎమ్మెల్యే ఆయన అడుగులకు మడుగులు ఒత్తుతున్నాడని అన్నారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ సుందిళ్ల బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉప యోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగు పడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల సమాఖ్య సేవలు ఆదర్శనీయం

- ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డు స్వీకరించడం అభినందనీయం - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-కలెక్టర్ ను కలిసిన డీఆర్డీఓ, ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు ఆదర్శనీయమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆత్మ నిర్బర్ సంఘాతన్ అవార్డును ఈ నెల 14వ తేదీన కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రెటరీ నుంచి డీఆర్డిఓ, ఆదర్శ మండల సమాఖ్య బాధ్యులు అవార్డు స్వీకరించిన సందర్భంగా మంగళవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య బ్యాంకు రుణాల అందజేత, రికవరీ, క్రమం తప్పకుండా మీటింగ్ల నిర్వహణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంపై అభినందించారు. మహిళా సంఘాలకు ఇలాగే సేవలందిస్తూ మహిళలందరూ ఆర్థికంగా రాణించేలా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పథకాల లబ్ధి మహిళలకు చేకూరేలా సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఆదర్శ మండల సమాఖ్య ను ఆదర్శంగా తీసుకుని మిగతా సంఘాలు సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ



నుంచి అవార్డు తీసుకున్న డీఆర్డిఓ, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య బాధ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా, ఇల్లంతకుంట మండల ఆదర్శ సమాఖ్య బాధ్యులు ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన మానేరు వాగు.. తెగిపోయిన మట్టి రోడ్డు...!

- నిలిచిన రాకపోకలు - కామారెడ్డి- సిద్దిపేట రాకపోకలకు తీవ్ర అంతరాయం

**సూర్య గంభీరావుపేట**

ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగడంతో గంభీరావుపేట లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై ఏర్పాటుచేసిన తాత్కాలిక మట్టి రోడ్డు మంగళవారం సాయంత్రం పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో కామారెడ్డి సిద్దిపేట రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పదుల సంఖ్యలో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మానేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం పాత లో లెవెల్ వంతెనను కూల్చివేసి, అదే స్థానంలో కొత్త హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి రెండు సంవత్సరాలు గడిచిన పిల్లర్లు కూడా పూర్తి కాలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో బ్రిడ్జి పూర్తి చేయకపోవడంతో మట్టి రోడ్డు కొట్టుకుపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.





# కెసిఆర్ సతీమణికి రాజన్న చిత్రపటం అందజేసిన చల్మెడ

**సూర్య వేములవాడ**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సతీమణి శోభమ్మ, వారి మనువడు హిమాన్షులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి అర్చకులు ఘనంగా స్వాగ తం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారికి రాజన్న చిత్రపటాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు అందజేశారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్లు, పట్టణ, మండల సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# భార్యను బ్యాటుతో కొట్టిన భర్త

**సూర్య చందుర్తి**



భార్యను క్రికెట్ బ్యాట్‌తో తలపై కొట్టి గాయపరిచిన ఘటన చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో మంగళవారం రోజున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామానికి చెందిన సల్ల సంపత్ కుమార్ తన భార్య అయిన సల్ల లహరిని క్రికెట్ బ్యాట్ తో తలపై కొట్టడంతో ఆమె తల పై తీవ్ర గాయం కావడంతో చుట్టుపక్కల వాళ్ళు 108 కు సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఈయంటి గణేష్ నాయక్ పైలట్ తోట నరేందర్ ఆమెను చికిత్స నిమిత్తము వేములవాడ లోని ప్రైవేట్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. గ్రామస్తుల కథనం ప్రకారం లహరి ఆ శుభ కార్యానికి పుట్టింటికి వెళ్తానని అడగడంతో వద్దంటూ భర్త సంపత్ కుమార్ అనడంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి గొడవకు దారితీసిందని దానితో కోపంగా పక్కన ఉన్న బ్యాటుతో లోహరిని తన భర్త సంపత్ కొట్టాడని తెలిపారు.

# పాఠశాలల్లో మెనూ పాటించాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

- కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ కచ్చితంగా పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం చింతకుంట పరిధి శాంతినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు తిరుగుతూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్నం భోజనం, బోధన మెటీరియల్, రీడింగ్ కార్నర్ ను పరిశీలించారు. పాఠశాలలో టీవీ పని చేస్తుందా.. ఉపాధ్యాయులు ఏం చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అదనపు తరగతి గదుల కోసం భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.వారి వెంట ఎంఈఓ ఆనందం, హెచ్ఎం గౌస్ ఖాన్ తదితరులు ఉన్నారు.



# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

## - మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టపురుషోత్తం పటేల్

**సూర్య కరీంనగర్**

తెలంగాణలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుట్ట పురుషోత్తం పటేల్ తెలిపారు. మంగళ వారం కరీంనగర్ లోని విద్యానగర్ లో మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మున్నూరు కాపు లు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచాలని అన్నారు. మారు మూల గ్రామంలో కూడా మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుక వెళ్లే దిశగా ముందుకు సాగాలని అన్నారు.



అనంతరం భవిష్యత్ కార్యచరణ పై చర్చించడం జరిగింది. అనంతరం మొదటిసారిగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పుట్ట పురుషోత్తం పటేల్ ఎన్నికై కరీంనగర్ కు వచ్చిన సందర్భంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధా కృష్ణ,ప్రధాన కార్యదర్శి నలువల రవీందర్, ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొల్లం లింగ మూర్తి, కార్యదర్శులుదామర కొండ సంతోష్ పటేల్,పూదారి తిరుపతి, సంయుక్త కార్యదర్శి వాసల హరీష్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముప్పిడి సునిల్, హుస్నాబాద్ ఇంచార్జ్ బండి ప్రశాంత్, నాయకులు గాజుల వెంకటేష్, ఆది మల్లేశం పటేల్, ఆవుల శ్రీనివాస్, బోనాల శంకర్, కుర్ర సురేష్ కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయి అవార్డులు.

**సూర్య ఓదెల**




ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం ఫోటోగ్రఫీ ని తన అలవాటుగా ప్రారంభించి స్వంత నైపుణ్యంతో అనేక ఛాయాచిత్రాలను తన కెమెరా లో బంధించి వివిధ పోటీలకు పంపించి ఎన్నో అవార్డులను గెలుచుకున్నాడు. అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డులను సైతం కైవసం చేసుకున్నారు. 2022 లో ఎన్ ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (ప్రింట్ అండ్ డిజిటల్) వారు అంతర్జాతీయంగా ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించగా ఇందులో 27 దేశాలు పాల్గొన్నాయి. భారతదేశం తరపున ఈ పోటీలో ఆన్ లైన్ లో పాల్గొన్న ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో ప్రింట్ కలర్ విభాగంలో 8 అవార్డులను సాధించారు. 2016 సంవత్సరం నుండి ప్రతి ఏటా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏదో ఒక అవార్డును సాధించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇరుకుల్ల వీరేశం కు కేటగిరి రాజీవ్ యువ వికాసంలో తృతీయ బహుమతి, కేటగిరి రైతు భరోసా లో కన్సోలేషన్ బహుమతి లభించాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు సంక్షేమ పథకాల పైన తీసిన ఛాయా చిత్రాలకు గాను ఈ బహుమతిని మంగళవారం హైదరాబాదులోని గ్రీన్లాండ్స్ గ్రీన్ పార్క్ హోటల్ లో సమాచార , పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వీరేశం అవార్డు అందుకున్నారు. గ్రామీణ నేపథ్యం కలిగిన వీరేశం ప్రతిభకు లభిస్తున్న పురస్కారాల పట్ల ఫోటోగ్రఫీ అభిమానులు స్థానిక ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో మండల ఫోటోగ్రాఫర్, వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్ఐ వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ తో పాటు మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు సంగెం మోహన్ ఫోటోగ్రాఫర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఏలే కుమార్, సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి మోహన్, వి. రవి, కళ్యాణం రాజు, గాజుల ప్రవీణ్, దేవరాజు, నాని, తాటిపాముల శ్రీనివాస్, గంజి భాస్కర్, వినయ్, శ్రీనివాస్, షఫీ, దయాకర్, శ్రావణ్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరిగే వైద్య శిభిరంకు ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం

**సూర్య, వేములవాడ**



వేములవాడ టియుడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ పాత్రికేయులు మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ శుక్రవారం రోజున జరిగే ఉచిత మెగా వైద్య శిబిరానికి రావాలని ప్రభుత్వ విప్ కు ఆహ్వానం పలికారు. వైద్య శిబిర నిర్వహణపై క్లుప్తంగా వివరించారు. దీనిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఆర్గనైజ్ సెక్రెటరీ విష్ణు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల వేధింపులతో హమాలీ ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ బొమ్మకల్ గ్రామానికి చెందిన తంగెళ్ల శ్రీనివాస్ (44) వడ్డీ వ్యాపారుల వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీనివాస్ తన గ్రామానికి చెందిన చింతపండు నాగరాజు వద్ద 4 లక్షలు అప్పు తీసుకుని, ఇప్పటికే సుమారు 15 లక్షలు చెల్లించాడు. అయినప్పటికీ నాగరాజు, బట్టు రాజేందర్‌తో కలిసి మరిన్ని డబ్బులు, భూమి రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేశారు. ఈ వేధింపులు తట్టుకోలేక శ్రీనివాస్ 18-08-2025 రాత్రి తన ఇంటి వెనుక మామిడి చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ఓదెల**

గుంపుల గ్రామానికి చెందిన ఊరకొండ లక్ష్మణ్ అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు . మద్యం ఎందుకు తాగుతున్నావని తల్లి మందలించడంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు స్థానిక పెట్రోల్ బంకు లో నైట్ డ్యూటీ చేస్తున్నాడని భార్య వదిలిపెట్టడంతో మద్యానికి బానిస అయినట్లు, మీద విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అతని తల్లి అయినటువంటి ఊరకొండ మధునమ్మ ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు

## కనగర్తి హై స్కూల్ లో క్రీడా పండుగలు.

**సూర్య ఓదెల**

SGF ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఈ సంవత్సరం మండల స్థాయి సెలక్షన్స్ ఈ నెల 22,23,25 వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఓదెల MEO Y. రమేష్ SGF సెక్రటరీ వేల్పుల హరికృష్ణ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇట్టి క్రీడలు కనగర్తి హై స్కూల్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. 22 శుక్రవారం బాయ్స్ కబడ్డీ ఖో ఖో 23 శనివారం గర్ల్ కబడ్డీ ఖో ఖో 25 సోమవారం బాయ్స్ అండ్ గర్ల్ అథ్లెటిక్స్ , వాలీ బాల్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఇట్టి క్రీడల్లో పాల్గొనే విద్యార్థుల అండర్ 14, అండర్ 17 విభాగాలలో సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## భవనం నిర్మాణం కార్మికుల కుటుంబాలకు భరోసా ఇస్తున్న ప్రమాద భీమ

### - ప్రమాద భీమా చెక్కు అందజేసిన భవనం నిర్మాణం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ

**సూర్య గంగాధర**



ప్రమాద వశాత్తూ మరణించిన భవనం నిర్మాణం కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని భవనం నిర్మాణం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన తెట్టె ఎల్లయ్య అనే భవన నిర్మాణ కార్మికుడు ప్రమాద వశాత్తూ మరణించడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్న పథకాన్ని భిఎంఎస్ భవన నిర్మాణ కరింనగర్ శాఖ మృతుని కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వం నుండి రావలిసిన పథకం సొమ్ము 6లక్షల 30వేలు మంగళవారం కుటుంబ సభ్యులకు కార్మిక సంఘం నాయకులతో కలిసి అందించారు. ఈసందర్భంగా గ్రామంలోని పలువురు భవన నిర్మాణ కార్మికులు భిఎంఎస్ కార్మిక సంఘ్ లో చేరి సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాలకొండ అనిల్ రావు దేశాయ్ భవనం నిర్మాణ సంఘ్ జిల్లా అధ్యక్షులు మొగిలిపాలెం తిరుపతి. కార్మికులు గరిగంటి తిరుపతి,గరిగంటి లావణ్య,గరిగంటి కమలాకర్,పెట్టె ఉమ,తెట్టె కనుకయ్య,తెట్టె వజ్రవ్వ,తెట్టె మంజుల,తెట్టె మహిత పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని క్లబ్ లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు హుజురాబాద్ మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచి పెట్టారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత జ్ఞాపకాలను ఫోటోగ్రఫీ వల్ల మధుర స్మృతులుగా జీవితంలో గుర్తుంచుకునే విధంగా తయారు చేస్తుందని అన్నారు. తన మనసులోని భావాలను ఫోటోగ్రాఫర్ ఫోటో ద్వారా చూపుతాడని, అలాంటి అద్భుతమైన కళ ఫోటోగ్రాఫర్లకు మాత్రమే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తలకొక్కుల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మధుకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాజు, యాకుబ్ ఆలీ, కుమార్, రాజేందర్, శ్రీనివాస్, రాజేష్, మురళి, రమేష్, రసూల్, అంజద్ ఖాన్, శ్రీధర్, శ్రీశైలం, రాజేష్, రాజు పాల్గొన్నారు.

## కళాశాల వసతులను పరిశీలించిన అదనపు కలెక్టర్ అశ్విని తానేజ వాకిడే

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని మధుర నగర్ జూనియర్ కళాశాలను సందర్శించి వసతులను అడిగి తెలుసుకున్నారు. పరిశీలించి రిపేర్లకు పలు సూచనలు జారీ చేశారు. చౌరస్తాలోని పారిశుద్ధ్యం పరిశీలించారు. కార్మికులతో ఎంపీడబ్ల్యు వర్కర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సమస్య ల గురించి వాకప్ చేశారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ దమ్మని రాము ఎంపీఓ శ్రీ గౌరీ రమేష్ పంచాయతీ కార్యదర్శి అనిల్ కారోబార్ భూపతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో మంత్రి కొండ సురేఖ పేరిట ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ:**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వాహణ అధికారి రాధాబాయి సమీక్షించి, స్వయంగా పర్యవేక్షించారు. వేద పండితులు ఆలయ అర్చకులు ఆశీర్వచనాన్ని అందజేశారు. మంత్రి, ఆరోగ్య, ఆయురారోగ్య సంపత్తుల కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి "బంగారు" అడుగు

- వేలంలో కర్ణాటక దేవదుర్గ్‌లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ దక్కించుకున్న సింగరేణి
- సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం
- భవిష్యత్ లో మైనింగ్ చేసే సమయంలో 37.75 శాతం రాయల్టీ పొందనున్న సంస్థ
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు
- సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ వెల్లడి

**సూర్య, సెంటినరీ కాలనీ 01 :** సింగరేణి సంస్థ కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్ లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బిడ్డర్ గా నిలిచినట్లు సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

**- త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ....**

కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు 90 కోట్ల రూపాయలు వ్యయం అవుతుండగా.. అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.



**- రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు:-**

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సును వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ కు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

**- మూడు గనుల వేలం లో పాల్గొన్న సింగరేణి...**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్ ల కోసం వేలం ప్రక్రియ ను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్ లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్ లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లు లోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్ తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవ దుర్గ లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్సును సింగరేణి దక్కించుకోవడం విశేషం.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - డాక్టర్ కార్తీక్



**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగంపేట గ్రామంలో మంగళవారం డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ వైద్య శిబిరంలో 41 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 4 మంది జ్వర పీడితులను గుర్తించి వారి రక్త పూతల నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అసంక్రమిత వ్యాధులు మధుమేహం, రక్తపోటు వ్యాధుల పై అవగాహన కల్పిస్తూ వారు తీసుకోవలసిన ఆహార అలవాట్ల గురించి వివరించారు. 13 సంవత్సరములు పై బడిన మహిళలందరూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా ప్రతి మంగళవారం, శుక్రవారం ఆరోగ్య మహిళా క్యాంపులకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు శ్రీముఖి, తిరుమల, నాగంపేట కార్యదర్శి అంకుస్, కారోబార్ రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయమును జడ్పీ సీఈఓ నరేందర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వార్డుల వారీగా ఓటర్ ల జాబితా తయారీ, పీపీ ఐ, శానిటేషన్, ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. వర్షాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మరియు, ఇందిరమ్మ ఇండ్లు (మోడల్ హౌస్) జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీఓ కృష్ణ, ఏపీవో సదానందం, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదృతంగా ప్రవహిస్తున్న బోర్న పల్లి గోదావరి

### - పొంగుతున్న వాగులు

### - వరద ఉధృతని పరిశీలించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు,అదే విధంగా ఎస్సారెస్పీ నీరు వదలడంతో రాయికల్ కడెం మండలాలకు మధ్యలో ఉన్న బోర్నపల్లి లో గోదావరి వరద ఉధృతంగా ప్రవహిస్తుంది.రామాజీపేట్,మూటపల్లి గ్రామాల మధ్య గల వంతెన పై నుండి వరద ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాదా బోర్నపల్లి గ్రామంలోని గోదావరి వరద ఉధృతిని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరిశీలించారు.పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామ ప్రజలతో మాట్లాడుతూ చేపల వేటకు గాని పశువులను మేపుటకు గాని స్నానాలకు గాని వెళ్లకూడదని వారికి సూచించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎస్సారెస్పీ నుండి అధిక మొత్తంలో నీళ్లు రావడం వలన ఇక్కడ గోదావరి ఉధృతి ఎక్కువగా ఉన్నది అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలందరికీ సూచించారు.వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపిరాజరెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొ యాడి మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జలందర్ రెడ్డి,భూపతిపూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ నాగుల మల్లయ్య,డైరెక్టర్ మల్యాల జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పు లక్ష్మణ్, సీనియర్ నాయకులు చింతల పల్లి గంగారెడ్డి, రాగుల సత్యం,నాయకులు హరీష్ రావు,సంతోష్, సాగర్, రాజీవ్, నాగరాజు,పెంద్రం కాశీరాం,ఆత్రం మధుకర్, సుమన్, రాంబాబు, మల్లేష్, మధు, రాహుల్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా కూల్చివేసిన ఇళ్ల మట్టి వ్యర్థాలను తొలగించే ప్రక్రియను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలిం చారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ నుంచి మూల వాగు వంతెన వరకు ప్రధాన రహదారి 47 కోట్లతో వెడల్పు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మట్టి వ్యర్థాలు తొలగింపు పూర్తికాగానే వేములవాడ పట్టణ ప్రజలు రాజన్న భక్తుల ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రోడ్డు పనులు పూర్తి అవుతాయని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.



## రామగిరి లో ఘనంగా 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో ఫోటో అండ్ వీడి యో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఫోటోగ్రఫీ ప్రాధాన్యం గురించి మాట్లా డారు. ఒక ఫోటో వంద ప్రశ్నలకు సమాధానం చెబుతుందని, చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమేనని, ఎన్నో అనుభూతులను వ్యక్తం చేసే మాధ్యమం ఫోటోగ్రఫీ అని వక్తలు పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లుగా సేవలం దిస్తున్న ప్రతి ఒక్కరూ ధన్యులమని భావిస్తూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ జ్యోతుల ప్రవీణ్ కుమార్, మండల అసోసియేషన్ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాంసాని మహేష్, కోశాధికారి ఒజ్జె ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఐలి కుమార్, జగన్, జంజర్ల సంతోష్, బైరి రాజబాబు, కోరకొప్పుల సంతోష్, కొండ్రా సంజీవ్, మురళి పాల్గొన్నారు.

## 22న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఆగస్టు 22న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు మంగళవారం తెలిపారు.మెడ్ ప్లస్ సంస్థలో 120 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, 40 ఫార్మసిస్ట్, 20 కష్టం సేల్స్ అసోసియేట్, 30 స్టాక్ పిక్కింగ్ %డ% ప్యాకింగ్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లొమా/ డిగ్రీ ఇన్ ఫార్మసీ, కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 30 లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 22 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని తెలిపారు.

## యూరియా అధికంగా వాడటం ప్రమాదకరం.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

యూరియా అధికంగా వాడటం ప్రమాదకరమని, యూరియా నిల్వ ఉంచరాదని, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులకు కొనుగోలు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.యూరియా బస్తాలను ముందస్తుగా కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటే ఎరువు గాలిలో కలసిపోయే స్వభావం వలన దానిలో గల నత్రజని పోషకం అవిరైపోతుందని అట్టి బస్తాలను వాడినప్పుడు మొక్కకు నత్రజని పోషకం సరిగా అందక దిగుబడులు బాగా తగ్గిపోతాయని అన్నారు. 45 కిలోల యూరియా బస్తాలో 20 కిలోల నత్రజని. పోషకం ఉంటుందని, బస్తాలు ముందస్తుగా కొన్ని నిల్వ చేసుకుంటే ఈ 20 కిలోలు నత్రజని పోషకం ఆవిరి అయిపోతాయని అన్నారు. యూరియా బస్తాలు ఇండ్లలో నిల్వ చేసుకుంటే గాల్లో కలిసి పోతున్నప్పుడు, ఘాటైన ప్రమాదకరమైన విషవాయువు విడుదలవుతుందని, దీని వలన ముక్కు మంట, జలుబు, దగ్గు, గొంతు నొప్పి ఇతర శ్వాసకోశ వ్యాధులు వస్తాయని అన్నారు.ప్రస్తుత డోసు ఎంత అవసరం ఉందో అంత మేరకే యూరియా కొనుగోలు చేసి వాడుకోవాలని,ముందస్తుగా కొని నిల్వ చేసుకొని డబ్బులు వృధా, మీ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు

# రైతుల యూరియా కష్టాలు ప్రభుత్వాలకు కనపడవా...?

## - రైతు నాయకుడు రామారావు



**సూర్య, హుజురాబాద్**

దేశానికి అన్నం పెట్టే రైతన్న పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, రైతుల యూరియా కష్టాలు ప్రభుత్వానికి కనపడవా అని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వరి పంట వేసుకున్న రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం ముందుగానే గుర్తించి సరఫరా చేయాలని, ప్రభుత్వం ఈ విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దన్నారు. యూరియా వరి సాగుకు ఎంతో అవసరమైనప్పటికి వాటిని రైతులకు అందిం చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాయని అన్నారు. ఎక్కడ చూసినా రైతులు వర్షాలు పడుతున్నప్పటికి యూరియా బస్తాల కోసం సింగిల్ విండో సంఘాల వద్ద, కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. గత 15 రోజులుగా ఎక్కడ చూసినా రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తున్న సంఘటనలే కనబడుతున్న సంబంధిత అధికారులు గానీ ప్రభుత్వం గానీ స్పందించడం లేదని అన్నారు. రాష్ట్రానికి ఖరీఫ్ సీజన్ లో దాదాపు పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా కేవలం 5 లక్షల టన్నులు మాత్రమే కేంద్రం ఇవ్వగా ఇచ్చిన యూరియా నిల్వలను సైతం రైతులకు పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవ్వడంతో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకో ల తో నిరసనలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇచ్చే ఒకటి, రెండు బస్తాల యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడి సోమ్మ సిల్లి హాహాకారాలతో ఆర్థ నాదా లు చేస్తుండటం పరిస్థితికి అద్దం పడుతుందని, ఈ పరిస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి తక్షణమే సరిదిద్దకపోతే అన్నదాతల తిరుగుబాటు తప్పదని అన్నారు. యూరియా కొరతను నాలుగు రోజుల్లో పరిష్కారం చూపకపోతే రైతులతో కలిసి ఆందోళన చేపడతామని అన్నారు.

# రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల సరఫరా

## - వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలానికి గాను సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు .అందులో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్స్ 89 అందుబాటులో ఉన్నాయని, అందులో జనరల్ కేటగిరి లో - (73) ఎస్సీ కేటగిరిలో -15, ఎస్ టి కేటగిరీలో - 1, మరియు పవర్ ఆపరేటర్ స్పేయర్స్ మొత్తం - (18) జనరల్ కేటగిరి - 15, ఎస్సీ కేటగిరి - 3, రోటోవేటర్స్ మొత్తం-5 ఉండగా జనరల్ కేటగిరి - 4, ఎస్సీ కేటగిరి - 1, సీడ్ కంఫర్ట్ డ్రిల్లర్ మొత్తం - (1) జనరల్ కేటగిరి - 1 ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివే టర్లు, ఎంబి క్లా మొదలగునవి) మొత్తం- (5) ఉండగా జనరల్ కేటగిరి -4, ఎస్సీ కేటగిరి- 1, బ్రష్ కట్టర్ మొత్తం (1) జనరల్ కేటగిరి - 1, పవ ర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (1), స్ట్రా బెలర్ (1) ఉన్నాయని తెలిపారు. వ్యవ సాయ పరికరాలు కావలసిన రైతులు సంబంధిత రైతు వేదికలో దర ఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 28వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఉర్దూ పాఠశాల సమస్యలు తీర్చాలని వినతి



**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లప —ాడలో గల ఉర్దూ మీడియం పాఠశాలలో వర్షపు నీరు నిలవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయని, వాటిని తీర్చాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్యకు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఎండి. ఖాలీద్ హుస్సేన్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 17వ వార్డులో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల ఆవరణంలో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల విద్యార్థులు అనా రోగ్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. పాఠశాల ఆవరణంలో మొరం నింపాలని, దీనివల్ల నీటి సమస్య తీరుతుంది అన్నారు. పాఠశాల ముందున్న డ్రైనేజీ సమస్యను కూడా శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21, 22, 23 తేదీలలో ఎస్జిఎఫ్ పాఠశాల క్రీడా పోటీలు

**సూర్య,వేములవాడ:**

వేములవాడ అర్బన్ మండల పరిధిలోని ఎస్జిఎఫ్ పాఠశాల క్రీడా పోటీలు ఈ నెల 21, 22, 23 తేదీలలో నాంపెల్లి గ్రామంలోని నిర్మల హైస్కూల్ లో నిర్వహించి బడనున్నాయని మండల విన్యాధికారి బాణాల సదానందం తెలిపారు.ఈ క్రీడా పోటీలలో పాల్గొనే వారు అండర్ 14 ఇయర్స్ విభాగం లో 0/-0/- 2012 జన్మించిన బాలబాలికాలు అర్హులు అన్నారు. అండర్ 17 ఇయర్స్ విభాగంలో 0/- 01-2009 తర్వాత జన్మించిన బాలబాలికలు అర్హులు అన్నారు. 21 వ తేది న బాల బాలికలకు (0-148 యు-11) కబడ్డీ, వాలీబాల్, ఖో, 22 తేది - బాలురకు (0-44-20-17) కబట్టి, వాలిబాల్, ఖో ఖో, 23 తేది - బాలబాలికలకు అథ్లెటిక్స్ ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీల ద్వారా ప్రతిభ కనబంచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయబడతారని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ శ్రీహ 9133947242 ని సంప్రదించ వలసినదిగా కోరారు.

## శోభమ్మకు విత్తన గణపతిని అందజేసిన గ్రీన్ చాలెంజ్ నెంబర్ కమల్ గౌడ్



**సూర్య బోయినపల్లి..**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి దర్శనానికి విచ్చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సతీమణి శోభమ్మ కి విత్తన గణపతినీ అందజేసిన గ్రీన్ చాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్.

## త్వరితగతిన ఇందిరమ్మ గృహానిర్మాణాలు చేపట్టాలి.

**సూర్య ఎలిగేడు**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిర ఇండ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు మంగళవారం విలేకరులకు వెల్లడించారు. ఎలిగేడు మండలంలో ఇల్లు లేని వారికి ప్రభుత్వం 292 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ఇండ్ల నిర్మాణంలో పేద వర్గాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు స్వశక్తి స%శీ%ఘాల ద్వారా ప్రభుత్వం మహిళలకు రూ. ఒక లక్ష రుణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. వివరాలకు ఐకేపీ ఏపీఎం,సీ సీ లను సంప్రదించాలని తెలిపారు.అలాగే సబ్సిడీ పై ఒక్కో ఇటుకకు రూ.6ల చొప్పున అందం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు.



## ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ 71వ జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని ఆదివరహ స్వామి దేవాలయంలో మాజీ ఎం.ఎల్.సి, మాజీ జెడ్పీ చైర్మన్, అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 71 వ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ-పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ ముదిరాజ్,నూనె రాజేశం, అనవేన సదయ్య, బర్ల సదానందం,మూల సరోజన,పిడుగు నర్సయ్య, పిడుగు బీమా లింగు,కొలిపాక రాజయ్య,అనవేన లక్ష్మీరాజం, పోల్దసారి సాయి కుమార్, పిడుగు శేఖరయ్యా,గుండా నర్సయ్య, కొలిపాక శంకర్,మబ్బు శంకర్, పిట్టల తిరుపతి, పెయ్యాలా తిరుపతి, నేరేటి గట్టయ్య, పెయ్యాలా కనుకయ్య, వేల్పుల రమేష్, పెయ్యాల ఓదెలు,తీగల సంపత్, ఐలవేణి మల్లయ్య, లింగయ్య, వెంకటి, రాకేష్,పిడుగు స్వామి,రెడ్డి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## ఎగువ మానేరు ప్రవాహంతో రాకపోకలు బంద్

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని నర్మాల ఎగువ మానేరు జలాశయం నుంచి వరద నీటి ప్రవాహంతో నర్మాల - లింగన్నపేట, గంభీరావుపేట- లింగన్నపేట రహదారిలో రాకపోకలు నిలిచిపోయా యని, కామారెడ్డి-సిద్దిపేట వెళ్లే వాహనదారులు మాచారెడ్డి, ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండలాల మీదుగా వెళ్లాల్సిందిగా తహసిల్దార్ మారుతీ రెడ్డి తెలిపారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 186వ ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నందన గార్డెన్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు జరుపుకున్నారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ల ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా వనపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గంధం శ్రీనివాస్, కోశాధికారిగా ఇరుగురాళ్ల శ్రీధర్, న్యాయ సలహాదారులుగా బొంకూరి బాబ్జి, ఉపాధ్యక్షు లుగా పెద్దపల్లి లక్ష్మణ్, తూర్పాటి శ్రీనివాస్, పుట్ట సతీష్ దాసరి తిరుపతి లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎండి. ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు తూర్పాటి జగన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ గౌడ్, సలహాదారులు మైదం కొమురయ్య పాల్గొన్నారు.

## పిఆర్ టియుటిఎస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



పిఆర్ టియుటిఎస్ కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ పునరుద్ధరించాలని కోరుతూ పిఆర్ టియుటిఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్-01 వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియుటిఎస్ కమాన్ పూర్ మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్,ప్రధాన కార్యదర్శి వెంగళం సత్యనారాయణ , మెరుగు రాజమౌళి, నాంపల్లి రాజ్ కుమార్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటాయించిన యూరియా ఎందుకు రాలేదు?

## - కేంద్రాన్ని నిలదీసిన ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఏఎంసి చైర్మన్ రాముల నాయక్ ఆధ్వర్యంలో మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య మదన్, పర్లపల్లి దేవయ్య ,పని నర్సింగం, పార్టీ కార్యకర్తలతో కలిసి మార్కెట్ కమిటీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర గవర్నమెంట్ నుంచి మండల కేంద్రానికి వచ్చే యూరియా మొత్తం 900 మెట్రిక్ టన్నులు రావాల్సింది కానీ కేవలం 372 మెట్రిక్ టన్నుల మాత్రమే మండల కేంద్రానికి వచ్చింది కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నాం కేంద్రంలో సంబంధించిన ప్రక్రియ కాబట్టి రాష్ట్రానికి రావాల్సిన యూరియా ఎందుకు రాలేదని కేంద్ర ప్రభుత్వాన్ని అధికారికంగా ప్రశ్నిస్తున్నాం అరవింద్ కిషన్ రెడ్డి బండి సంజయ్ కుమార్ రైతాంగంపై చిత్తశుద్ధి లేదా తెలుస్తోంది రాష్ట్ర రైతాంగం పైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో కేటాయించిన యూరియా ఎందుకు రాలేదని అడుగుతా ఉన్నాం అన్నారు. మాకు రావాల్సిన యూరియా ఇందుకు రాలేదని కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర ప్రజాస్వామ్యంలో ఉన్నారు. ఏ పార్టీ అయినా సరే కానీ రైతులను ఇలా చేయకూడదని మీడియా ద్వారా తెలియజేస్తూ ఉన్నామని అన్నారు దయచేసి ఇప్పటికైనా రైతాంగ ఆల్రెడీ వెనుకబడి ఉన్నారు. టైం కు మూడు దఫాలుగా యూరియా వాడుకుంటా ఉంటా అందటం లేదు మా మండలానికి కేటాయించిన యూరియా అందించినట్లయితే దిగుబడి కూడా వచ్చే అవకాశం ఉంది, లేకపోతే తక్కువ అయ్యే అవకాశం ఉంది. దయచేసి ఇప్పుడైనా మాకు వెంటనే యూరియా అందాల చూడండి ఈ రెండు మూడు రోజుల్లో మాకు కేటాయించినట్లయితే వారు రైతంగానే కాపాడినట్లు అయితామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి ,మండల సీనియర్ నాయకులు జోగుల కాంతయ్య ,భూక్య సంతోష్, జజ్జర నాగరాజు , లచ్చిరం, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నంను కలిసిన గౌడ సంఘం నాయకులు

## - ఈ నెల 26న సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట గౌడ సంఘం నాయకులు మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోనరావుపేట మండలంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ నెల లో పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ఈ కార్యక్రమానికి మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్ లను ఆహ్వానించినట్లు గౌడ సంఘం మండల అధ్యక్షుడు అబ్బసాని శంకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, గౌడ సంఘం నాయకులు తీగల రవీందర్ గౌడ్,వెంగలి



వెంకన్న గౌడ్, శ్రీకాంత్ గౌడ్, దొంతర వేణి శ్రీనివాస్ గౌడ్,అంజయ్య గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నాగేపల్లి లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి సన్నిధానంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఉదయం 08.00 గంటలకు స్వామివారికి అభిషేకం, మధ్యాహ్నం 01.00 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గద్దల శంకర్, ముఖ్య సలహాదారులు వేగోళపు భాను గౌడ్, నాడేం లింగయ్య, ఫోలు మల్లయ్య, పొన్నం కొమురయ్య, పొన్నం రామన్న, ఆలయ కమిటీ సభ్యులు గండి సత్యనారాయణ, కొండవేన ప్రభాకర్, తాళ్లపల్లి రాజు, కాట అనిల్, వేగోళపు శీను, మాచిడి లచ్చన్న, కొండవేన సుధాకర్, వేగోళపు అనిల్, చిట్టెంపల్లి సాయి, ముప్పిడి కనికేష్, నేరెళ్ల సారయ్య, మట్ట ఓదెలు, జక్కుల వెంకటేష్, నక్క హర్షవర్ధన్, మల్యాల సారయ్య, దుద్దుల సంపత్, గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి అగ్గిపెట్టెలో ఇమిడే చీర

**సూర్య, వేములవాడ:5**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి సిరిసిల్ల సాయి నగర్‌కు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ ఒక అపూర్వమైన అగ్గిపెట్టెలో ఇమిడే పరిమళించే పట్టుచీరను సమర్పించారు. ఈ ప్రత్యేక చీరను ఆయన మంగళవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి రాధాబాయిగకి అందజేశారు.పొడవు 5.5 మీటర్లు, వెడల్పు 48 ఇంచులు, బరువు 250 గ్రాములు ఈ చీర ప్రత్యేకత. పూర్తిగా పట్టుదారాలతో, బంగారు జారి సహా 21 రకాల సుగంధ ద్రవ్యాలతో తయారు చేయబడింది.ఈ సందర్భంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు పలకగా, ఈవో రాధాబాయి నల్ల విజయ్‌కు శేషవస్త్రం కప్పి, ప్రసాదం అందించి సత్కరించారు.ఈ కార్యక్రమానికి ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ హాజరయ్యారు.

# నేడు రాజన్న హుండీ ఆదాయం లెక్కింపు

**సూర్య, వేములవాడ:**

శ్రీరాజరాజేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం 8 గంటల నుండి లెక్కింపు నిర్వహించనున్నట్లు ఈవో రాధ బాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బంది సకాలంలో హాజరు కావాలని వెల్లడించారు.

# బైక్ దొంగతనం చేసిన ఇద్దరు నిందితులకు 9 నెలల జైలు శిక్ష

## - 1000 రూపాయల జరిమానా- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బైక్ దొంగతనం చేసిన ఇద్దరి నిందితులకు 9 నెలల జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధింపు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,తేదీ 11.12.2024 నాడు బత్తుల హరికృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు, దేచవరం, పల్నాడు జిల్లా (ఆంధ్రప్రదేశ్) వాసి, ఎల్లారెడ్డి పెద్ద చెరువు కట్ట నిర్మాణంకోసం మేస్త్రీగా పని చేస్తూ ఎల్లారెడ్డిలో నివసిస్తున్నాడు. పని ముగించుకుని రాత్రి 9 గంటల సమయంలో తన స్నేహితుని %జదీ% యూనికాన్ మోటార్ సైకిల్ (%ూా28దీూ%5472) ను తన ఇంటి ముందు పార్క్ చేసి పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం లేచి చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా దొరకకపోవడంతో 12.12.2024 నాడు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కేమరాలను పరిశీలించగ వచ్చిన ఆధారాల ద్వారా మరియు పాత నేరస్తుల కదలికల ద్వారా ఎర్ర అశోకు తండ్రి కిష్టయ్య మరియు దొడ్ల గోపాలు తండ్రి పోచయ్య, అనే వ్యక్తులను నేరస్థులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి విషయములో నేరస్తులపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ ఎల్లారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం. సుష్మ ని%శీ%దితులకు 9 నెలల జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీస్ తరఫున వాదన వినిపించిన పిపి రామకృష్ణ, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన ఎల్లారెడ్డి ఎస్ హెచ్ ఓ మహేష్ ని, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, %జణూ% టి. వెంకటరమణ లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామశివారు లోని నిజామాబాద్ రోడ్డుపై భారీ వృక్షం నేలకొరిగింది. మంగళవారం కురిసిన భారీ వర్షానికి ఈ ప్రమాదం జరిగింది. సమయానికి అటుగా వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రోడ్డుకు అడ్డంగా వృక్షం విరిగి పడటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తమ సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు కు అడ్డంగా ఉన్న భారీ వృక్షాన్ని జేసిబి సహాయం తో రోడ్డు పై నుండి ప్రక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఎలాంటి ప్రమాధాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్

**సూర్య సుల్తానాబాద్**



మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన మైలారం కొమురయ్య ఇటీవల గుండె పోటుతో మరణించగా దుబ్బపల్లె మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ ద్వారా మరణ వార్త తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ గత పది ఏళ్లుగా నియోజకవర్గంలో విద్యా, వైద్య, ఉపాధి, యువతకి క్రీడా ఉపాధి రంగాల్లో అండదండగా ఉన్నామని , నిరుపేదలను ఎలాంటి ఆపద వచ్చినా తాను ముందుండి ఆదుకుంటానని ఆదుకునే విషయంలో ముందు ఉంటాడని స్పష్టం చేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్కు గ్రామ మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ తో పాటు స్థానిక టిఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పప్పు రాజు. కాలువల సుమన్. మైలారం రామకృష్ణ పాల్గొన్నారు.

# తెలంగాణ బచావో నూతన ఉద్యమ సంఘ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

## - దళిత విద్యార్థి సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ న్యాయవాది

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 20న తెలంగాణ బచావో నూతన ఉద్యమ సంఘం ఆవిర్భావ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కనకం వంశీ న్యాయవాది ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగరంలోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో డా పిడమర్తి రవి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆవిర్భావ సభకు కరీంనగర్ నుండి స్థానిక వ్యాపారులు తెలంగాణ బచావో ఉద్యమ కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సుంకపాక మహేష్ , తాళ్లపల్లి గణేష్, మెట్టు రాకేష్, రాజు, సురేష్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అధ్యక్షునిగా మాసాడి గోపాలరావు ఎన్నిక

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ అసోసియేషన్ సంఘ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ముషం కాశీనాథంను ఎన్నుకోగా, అనంతరం గౌరవ అధ్యక్షుని ఆధ్వర్యంలో మండల నూతన అధ్యక్షునిగా మాసాయి గోపాలరావు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. ప్రధాన కార్యదర్శిగా ముషం రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా జంగ శ్రీనివాసరావు, కోశాధికారిగా గన్ను భాస్కర్ లను ఎన్నుకున్నారు.

# టీఎల్ఏం మేళాతో బోధన సులభతరం

## - ఎంఈఓ మురళి నాయక్

**సూర్య కోనరావుపేట**

టీఎల్ఏం మేళాతో బోధన సులభతరం అవుతుందని కోనరావుపేట ఎంఈఓ మురళి నాయక్ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళా ను సెక్టోరియల్ అధికారి శైలజ తో కలిసి ప్రారంభించారు. ఈ మేళాలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనాభ్యాసన ఉపకరణాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎంతో సృజనాత్మకతతో చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తో పాఠాలను విద్యార్థులు సులభంగా నేర్చుకుంటారన్నారు. ఈ మేళాను వివిధ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట కాంప్లెక్స్ హెచ్ఎం రాజేశం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

